మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 30-08-2025 | సంపుటి : 14 | సంచిక :84 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 30-08-2025 | Volume :14 | Issue:84 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066



## యూరియా సరఫరాలో ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు..

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన యూరియా కొరతకు తెరపడిందని చెప్పవచ్చు. యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోనున్నట్లు వ్యవయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దాద్రమ, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు పేర్కొన్నారు.పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకోనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పుకొచ్చారు. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.అలాగే మంత్రి తుమ్మల వరదల కారణంగా జరిగిన పంట నష్టంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇవాళ(శుక్రవారం) సాయంత్రానికి నిర్దిష్టమైన లెక్కలతో పంట నష్టం వివరాలు అందించాలని ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని సూచించారు. అనంతరం వరద బాధిత ప్రాంతాల కలెక్టర్లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వర్షం.. స్తంభించిన జనజీవనం..



**హైదరాబాద్ :** నగరంలోని పలు ప్రాంతాల్లో గంట సేపటి నుంచి ఏకధాటిగా భారీ వర్షం కురుస్తోంది. హిమాయత్ నగర్, నారాయణగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ట్యాంక్ బండ్, అంబర్ పేట్, కాచిగూడ, ఓయూ క్యాంపస్, విద్యానగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి.లకిడీకాపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్ సెక్రటేరియట్, ట్యాంక్ బండ్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, ఐమాక్స్, ఎన్టీఆర్ గార్డెన్స్ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కిలోమీటర్ ప్రయాణం కోసం గంటల సమయం పడుతోంది. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో నగర వాసులకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. అవసరం ఉంటేనే తప్ప బయటకు రావద్దని స్పష్టం చేసింది.రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 2వ తేదీ వరకు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రేపు(శనివారం) ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపింది.

## తెలంగాణకు సుప్రీంకోర్టు నోటీసులు



**హైదరాబాద్ :** లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారులంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటిషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజికవర్గానికి అన్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

## తెలంగాణకు కొత్త రైలు మార్గం..

న్యూఢిల్లీ, ఆగస్టు 29: తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం కొత్త రైల్వే ప్రాజెక్టును మంజూరు చేసింది. సికింద్రాబాద్ (సనత్‌నగర్)- వాడి మార్గంలో 173 కి.మీ. పొడవైన 3, 4వ లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణ సహా ఐదు రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చే రూ.12,328 కోట్ల విలువైన నాలుగు కొత్త రైల్వే ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సికింద్రాబాద్-వాడి మార్గం నిర్మాణానికి కేంద్రం రూ.5012 కోట్లు వెచ్చించనుంది. ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి కానుంది. 'ప్రధాన మంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర నిధి (పీఎం స్వనిధి)' పథకం పునర్నిర్మాణం, పొడిగింపునకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.7332 కోట్లతో చేపట్టిన ఈ పథకాన్ని మార్చి 31, 2030 వరకు పొడిగించేందుకు ఆమోదముద్ర వేసింది. పథకంలో భాగంగా తొలి విడతలో ఇచ్చే రుణ పరిమితిని రూ.10 వేల నుంచి 15 వేలకు పెంచారు. రెండో విడతలో ఇచ్చే రుణ పరిమితిని కూడా రూ.20 వేల నుంచి 25 వేలకు పెంచారు. మూడో విడత రుణపరిమితి రూ.50 వేలను మాత్రం మార్చలేదు.

2లో



## నేడు కామారెడ్డిలో బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పర్యటన..



కామారెడ్డి: తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు జిల్లాలు అస్తవ్యస్తం అయ్యాయి. ఎన్నడూ.. లేని విధంగా కామారెడ్డి జిల్లాలు 36.8 సెం.మీల వర్షపాతం నమోదు అయిన విషయం తెలిసిందే. జిల్లా చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రెండు రోజుల్లో రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. భారీ వర్షం కారణంగా.. కామారెడ్డి పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు ఉధృతంగా ప్రవహించడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. వంతెనలు కూలాయి. కల్వర్టులు కొట్టుకుపోయాయి. వాగులు పొంగాయి. ఊళ్లకు ఊళ్లే జలదిగ్బంధమయ్యాయి. రహదారులు ధ్వంసమై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో పలు ప్రాంతాల్లో గంటలకొద్దీ ట్రాఫిక్ స్తంభించిపోయింది. పదుల సంఖ్యలో గ్రామాల్లో విద్యుత్ నిలిచిపోయి అంధకారం అలముకుంది. ఈ నేపథ్యంలో పట్టణంలోని ముంపు ప్రాంతాలలో ఇవాళ(శుక్రవారం) రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పర్యటించనున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అసెంబ్లీ సమావేశాలపై ఎమ్మెల్యేలతో సమావేశం అనంతరం

2లో

## 'భారత్- జపాన్ మధ్య వచ్చే దశాబ్దానికి రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉంది'.



2లో

## బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం..!



సిద్దిపేట, ఆగస్టు29 మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతో మాజీమంత్రులు కేటీఆర్ , హరీష్‌రావుతో సహా ఆ పార్టీ సీనియర్ నేతలు ఇవాళ(శుక్రవారం) ఎర్రవల్లి ఫాం హౌస్‌లో సమావేశం కానున్నారు. కేసీఆర్‌తో భేటీలో పలు కీలక అంశాలపై గులాబీ నేతలు చర్చించనున్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రేపు(శనివారం) నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో గులాబీ పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశానికి ప్రాధాన్యం సంతరించుకుంది. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ నేతలకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేయనున్నారు. మరోవైపు అసెంబ్లీలో

2లో

# నేడు కామారెడ్డిలో బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పర్యటన..

రామచందర్ రావు కామారెడ్డికి వెళ్లనున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి బాధితులకు బీజేపీ అండగా ఉండనుందని భరోసా ఇవ్వనున్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వరద ప్రభావిత ప్రాంతాలను ఆదుకోవాలని తెలియజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే.. ఇప్పటికే కామారెడ్డిలో నెలకొన్న ఇబ్బందులను ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, రామచందర్ రావుకు వివరించినట్లు సమాచారం. కాగా, నిన్న మంత్రులు, ఎమ్మెల్యేలు ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సంగతి తెలిసిందే.

# తెలంగాణకు కొత్త రైలు మార్గం..

అలాగే చిల్లర, టోకు వ్యాపార లావాదేవీల్లో డిజిటల్ చెల్లింపులను ఎంచుకునే వీధి వ్యాపారులకు రూ.1600 ప్రోత్సాహక నగదు అందించనున్నట్లు వివరించింది. కాగా, 2030లో కామన్వెల్త్ క్రీడా పోటీలను గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నిర్వహించేందుకు బిడ్ వేయడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దేశంలో చివరిసారిగా 2010లో కామన్వెల్త్ పోటీలను నిర్వహించారు.

# బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం..!

కాళేశ్వరం కమిషన్ నివేదికపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్చించనుంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించేందుకు తమకు తగినంత సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు కోరుతున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదిక పెట్టడానికి ముందే తమకు రిపోర్ట్ ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు సూచించారు. ఈమేరకు నిన్న (గురువారం) అసెంబ్లీ సెక్రటరీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. ఇంకోవైపు ఎప్పటిలానే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ దూరంగా ఉంటారా అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఒకవేళ కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఏం మాట్లాడతారనే అంశాలపై ఉత్కంఠ నెలకొంది. అయితే కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన తర్వాతే కేసీఆర్ అండ్ కోపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

# 'భారత్- జపాన్ మధ్య వచ్చే దశాబ్దానికి రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉంది'.

అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ సుంకాల యుద్ధం మధ్య, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టోక్యోలో తన జపాన్ ప్రధాని షిగేరు ఇషిబాతో శిఖరాగ్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు అనేక అంశాలపై చర్చించారు. జపాన్ ప్రధాని ఇషిబాతో చర్చల తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "భారతదేశం-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యంలో కొత్త సువర్ణ అధ్యాయానికి బలమైన పునాది వేసామని, రాబోయే దశాబ్దానికి సహకారానికి ఒక రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసాము" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. "నేటి చర్చలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడంలో బలమైన ప్రజాస్వామ్యాలు, సహజ భాగస్వాములు. రాబోయే 10 సంవత్సరాలలో భారతదేశంలో జపాన్ నుండి 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడిని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని అన్నారు.

10 సంవత్సరాల భారతదేశం-జపాన్ రోడ్ మ్యాప్ పెట్టుబడి, ఆవిష్కరణ, ఆర్థిక భద్రత, పర్యావరణం, సాంకేతికత, ఆరోగ్యంపై దృష్టి సారిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశం-జపాన్ భాగస్వామ్యం పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుంది. మన జాతీయ ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తుంది. మన ఉమ్మడి విలువలు, నమ్మకాల ద్వారా రూపొందించడం జరిగింది. భారత్-జపాన్ స్వేచ్ఛాయుతమైన, బహిరంగ, శాంతియుతమైన, సంపన్నమైన, నియమాల ఆధారిత ఇండో-పసిఫిక్ ప్రాంతానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ముఖ్యంగా ఉగ్రవాదం, సైబర్ భద్రత విషయంలో భారత్-జపాన్ ఒకేలాంటి ఆందోళనలను కలిగి ఉన్నాయని ప్రధాన మంత్రి అన్నారు. మా ఉమ్మడి ఆసక్తులు రక్షణ, సముద్ర భద్రతకు సంబంధించినవి. రక్షణ పరిశ్రమ, ఆవిష్కరణ రంగంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధానమంత్రి మోదీ తెలిపారు.ప్రధానమంత్రి మోదీతో చర్చల తర్వాత, ప్రధాని ఇషిబా మాట్లాడుతూ, రాబోయే తరం సవాళ్లను ఎదుర్కోవడానికి మనం ఒకరి బలాలను ఒకరు ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. దీంతో పాటు, ప్రపంచ శాంతి మరియు స్థిరత్వానికి భారతదేశం-జపాన్ మధ్య సహకారం ముఖ్యమని కూడా ఆయన అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో భారతదేశంలో జపాన్ నుండి 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. తదుపరి తరం సవాళ్లను ఎదుర్కోవడానికి రెండు వైపులా ఒకరి బలాలను మరొకరు ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

# మహా గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, ఆగస్టు 29 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ మండే మార్కెట్ లో బూత్కూరి అర్జున్ గౌడ్ ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.గణేష్ నవ రాత్రుల సందర్బంగా ఉప్పల్ లో ఏర్పాటు చేసిన చేసినా మహా గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు పరమేశ్వర్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోవినాయక మండప సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చిల్కానగర్ ఉప్పల్ ప్రధాన రహదారి కల్వర్టు పనులు పూర్తి : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**– పది రోజుల అనంతరం పూర్తిస్థాయిలో రాకపోకలకు అనుమతి**





**ఉప్పల్, ఆగస్టు 29 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్- ఉప్పల్ ప్రధాన రహదారి బాక్స్ కల్వర్టు పనులను చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ శుక్రవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చిల్కానగర్- ఉప్పల్ ప్రధాన రహదారి బాక్స్ కల్వర్టు పనులను సుమారు 17 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించడం జరిగిందని బీరప్ప గడ్డ కాలనీలలో నుండి వచ్చే వర్షపు నీరు ఇరిగేషన్ నాలాలో వెళ్లేందుకు శాశ్వత పరిష్కార దిశగా ఈ కల్వర్టు ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు నెలరోజుల నుంచి కల్వర్టు పనులు జరుగుతున్నాయని వర్షం భావం వల్ల తరచుగా వర్షం పడడం కొంచెం ఆలస్యమైనందున ప్రజలకు అసౌకర్యం కలిగినందుకు చింతిస్తున్నట్లు పేర్కొన్నారు. పది రోజుల క్యూరింగ్ లో భాగంగా వారం రోజుల వరకు క్యూరింగ్ చేసిన అనంతరం టూవీలర్లకు కల్వర్టు ఓపెన్ చేసి వెసులుబాటు కల్పించమని, తదుపరి మూడు రోజుల తర్వాత మొత్తం కల్వర్టుని ఓపెన్ చేయాల్సిందిగా ఏ.ఈ. రాధిక కు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# హరి వరాసనం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 వ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు చేయూత







**ఉప్పల్, ఆగస్టు 29 ( నమస్తే హైదరాబాద్ ):** హరి వరాసనం చారిటబుల్ ట్రస్ట్ రామంతపూర్ ఆధ్వర్యంలో 2024- 2025 సంవత్సరంలో పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు రివార్డులను, నగదు పురస్కార చెక్కులను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు హాజరయ్యారు. రామంతపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన ఎం. సంజనకు 5000 రూపాయల, సి. సంజనకు మూడు వేల రూపాయల చెక్కులను బుర్ర మహేందర్ తరపున కార్పోరేటర్ అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ట్రస్టు ఎదుగుదలకు, సేవా కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు రీజనల్ డైరెక్టర్ కె.పి. శాంతా, ట్రస్టీ బుర్ర మహేందర్, ఉపాధ్యక్షులు బుర్ర నరసింహ, జాయింట్ సెక్రెటరీ ఎస్. రాజ్యలక్ష్మి కోశాధికారి ఎం. రాజమ్మ, కార్యవర్గ సభ్యులు ఎం ఎస్ భాస్కర చారి కే మురళీమోహన్ బి రాఘవేందర్ పి మాధవి అనురాధ జ్యోతిరావు పూలే కార్యదర్శి ఏ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ ఓయూ క్యాంప్ బస్తీలలో పర్యటించిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి

**– ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కంది శ్రవణ్ రెడ్డి**





**ఉప్పల్, ఆగస్టు 29 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ లో ఓయూ 3,4,5వ క్యాంప్స్ బస్తి లో వర్షాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతూ బస్తీలకు వెళ్ళే రహదారులు ఇబ్బందికరంగా మారడంతో బస్తి యువకులు అందరూ కలిసి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. స్పందించిన శ్రవణ్ రెడ్డి అయా ప్రాంతాలలో శుక్రవారం పర్యటించి వారి సమస్యలు తెలుసుకోవటం జరిగింది. అక్కడ నెలకొన్న సమస్యలను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని వాళ్ళకి మనోధైర్యం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ , డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్(ధర్మా), హబ్సిగూడ శ్రీ రామ్ మందిరం చైర్మెన్ చింతలబాబు , సీనియర్ నాయకులు జావిద్ , శంకర్ , అస్లాం, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి హత్యకు ప్లాన్.. హోం మంత్రి అనిత ఫోన్

విశాఖపట్నం, ఆగస్టు 29: టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని హత్య చేసే పథక రచనకు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. ఆ క్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఇవాళ (శుక్రవారం) స్వయంగా ఫోన్ చేశారు. ధైర్యంగా ఉండాలంటూ ఆయనకు మంత్రి అనిత సూచించారు. ఈ ప్రభుత్వం మొత్తం మీకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోటంరెడ్డికి ఆమె భరోసా కల్పించారు. విశాఖపట్నం బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వద్ద మీడియాతో హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వంలో తప్పుచేసిన వారిని వెంటనే శిక్షించడం జరుగుతుందని స్పష్టం చేశారు. జూదం ఆడినా, మద్యం సేవించినా వెంటనే శిక్షించే స్థాయిలో ఈరోజు పోలీస్ వ్యవస్థ ఉందని తెలిపారు. ఈగల్ ద్వారా గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని చెప్పారు.

# లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

– గిడుగు వెంకట రామమూర్తి పంతులు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని






**హైదరాబాద్, ఆగస్టు 29 ( నమస్తే హైదరాబాద్):** సికింద్రాబాద్ లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం లో తెలుగు లెక్చరర్ పున్న ధనలక్ష్మి ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్. సుశీల్ తుకారం అంబాద్కర్ ప్రసంగిస్తూ ఏ భాష అయినా దానికదే గొప్పతనాన్ని సంతరించుకుంది. తెలుగు భాషా గొప్పతనం, భాష, ఛందస్సు, అలంకారాలతో కూడినది తెలుగు భాష. భాషా సౌందర్యాన్ని వర్ణించిన తీరు, సొగసు విద్యార్థులు ఎల్లవేళల భాషను వినడంతో పాటు చదవడం, రాయడం మాట్లాడుతూ ఉండాలని భాషపై పట్టు సాధించాలని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ విభాగం డా. సోపాన్ కాశీనాథ్ , కెమిస్ట్రీ విభాగం డా. గణేష్ బంగాళే, ఆంగ్ల విభాగం జంషీద్ , రేష్మ , మేనేజ్ మెంట్ విభాగం రమాదేవి , కామర్స్ విభాగం చంద్రకళ , సునీత , శ్వేతా మేడం, మాథెమాటిక్స్ శ్రీదేవి , హిందీ విభాగం డా. సంధ్యా దాస్ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యాట మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**ధర్మసాగర్ ,నమస్తే హైదరాబాద్ (ఆగస్టు 29):**ధర్మసాగర్ మండలంజానకిపురం గ్రామంలో ముదిరాజ్ సంఘం పెద్దయాట మల్లేష్ మరణించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘీభావం తెలిపారు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


# లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం






**ఉప్పల్, ఆగస్టు 29 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్ లో తెలుగు భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ రెవ. బ్రదర్ జాన్, ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి, తెలుగు విభాగ లెక్చరర్ నీలిమ లు పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షులు డా. నాళేశ్వరం శంకరం హాజరయ్యారు. ప్రార్థన గీతంతో పాటు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తన ప్రసంగంలో ఆయన తెలుగు భాష గౌరవం, ప్రాధాన్యం, దాని పరిరక్షణలో యువత పాత్ర గురించి విద్యార్థులను ఉత్సాహపరిచారు.తరువాత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాటలు, నృత్యాలు, వక్తృత్వం ద్వారా వారు తెలుగు భాష వైభవాన్ని ప్రతిబింబించారు.

# టేకుల ఉప్పలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**వేలేరు,నమస్తే హైదరాబాద్, ఆగస్టు 29 :**వేలేరు మండలం గుండ్ల సాగరం గ్రామంలో మాజీ ఎంపీటీసీ టేకుల ఉప్పలయ్య తల్లి కొమురమ్మ మరణించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ తాసిల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ ఆగస్టు 29 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ తాసిల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనికి నిర్వహించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి. రెవిన్యూ సదస్సులో మరియు భూభారత సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా సత్వరమే జారీ చేయాలని కార్యాలయ సిబ్బందికి తెలిపారు, నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లు జారీ అయ్యేలా చూసుకోమన్నారు, పరిపాలన పరమైన ఫైళ్లను పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. తదుపరి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి ఎమ్మార్వోను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్ తో కలిసి ఎదలబాద్ చెరువులోని వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తాసిల్దార్ రజని, డిప్యూటీ తాసిల్దార్ రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య, సర్వేయర్ రూప, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ నగర్ కాలనీ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



**ఉప్పల్, ఆగస్టు 29 ( నమస్తే హైదరాబాద్):** బి ఆర్ ఎస్ నాయకులు నరసింహ సరస్వతి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శుక్రవారం అన్నదానం చేయడం జరిగింది. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలమధ్య శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.ఈ అన్నదాన కార్యక్రమం లో నాచారం డివిజన్లోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో అంత్యక్రియలు నిర్వహించిన హరిజనులు





**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్ )**దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన చిలుమోజు శివమాల (75) నా అనేవారు ఎవరూ లేక గత కొంత కాలంగా మండలంలోని సీతారాంపురం ప్రేమసదన్ అనాథ వృద్ధాశ్రమాలయంలో జీవనం కొనసాగిస్తుండేది అయితే ఇటీవల అనారోగ్యం క్షీణించి శుక్రవారం మరణించగా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన హరిజన కాలనీ వాసులంతా ఏకమై ఉచింగా అంత్యక్రియలు నిర్వహించాలని సంకల్పించుకొని వారంతా ఏకమై ఉత్సాహంగా ముందుకు వచ్చి చితి పేర్చి, డప్పు చప్పులతో అంత్యక్రియలు నిర్వహించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. పలువురికి ఆదర్శంగా నిలిచిన వారి సేవ గుణాన్ని కొనియాడుతూ పలువురు గ్రామ పెద్దలు హరిజనవాసులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, చింత యాదగిరి, భాషిపాక అబ్బయ్య, జోగు సోమనర్సయ్య,భాషిపాక యాదగిరి, చింత యాదనరసింహ, చింత ఇస్తారి చింత యాకయ్య చింత ఎల్లయ్య,జోగు ఐలుమల్లు, జోగు రామచంద్రు,జోగు యాదగిరి, ఉప్పల ఐలయ్య,భాషిపాక ఐలయ్య,ఉప్పల యాకయ్య, జోగు సుదర్శన్,భాషిపాక ఎల్లేష్, జోగు మల్లేష్, చింత అశోక్, భాషిపాక ప్రసాద్,చింత సురేష్,జోగు కిరణ్, గ్రామ పెద్దలు,కాసాని సత్యనారాయణ,కారుపోతుల యాదగిరి,గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడెంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్

**ఉప్పల్, ఆగస్టు 29 ( నమస్తే హైదరాబాద్ ):** మల్లాపూర్ డివిజన్ మర్రిగూడెంలో సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ పెద్ది శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ):** దేవరప్పులమండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ ఇంచార్జి లు, మండల పార్టీ ముఖ్య నాయకులతో మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతుస్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపాకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందనీ కావున పార్టీ నాయకులు ఓటర్ లిస్ట్ పట్టుకొని గ్రామంలో ఇంటి ఇంటికి తిరిగి ఓటు హక్కు ఉందో లేదో అవగాహన కార్యక్రమం నిర్వహించిరాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జి లు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దివంతగ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కి సంతాపం తెలపనున్న రాష్ట్ర శాసనసభ



**ఉప్పల్, ఆగస్టు 29 ( నమస్తే హైదరాబాద్):** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఉప్పల్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు బండారి రాజి రెడ్డి మృతి పట్ల శనివారం నుంచి జరగనున్న శాసనసభ సమావేశాల్లో తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి సంతాప ప్రతిపాదన కుటుంబ సభ్యులకు పంపారు. బండారి రాజి రెడ్డి 2009 నుండి 2014 వరకు ఉప్పల్ శాసనసభనియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు గతంలో కాప్రా మున్సిపాలిటీ చైర్మన్ గా పని చేశారు. 2012 లో తిరుమల తిరుపతి దేవస్థానం
పాలక మండలి సభ్యుడిగా కూడా పని చేశారు. రాజిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఆయన 2025, మే 8వ తేదిన మరణించారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్ ను సన్మానించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నరేష్



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియామకమైన కొంపెల్లి సాయి నీ సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తల తో పాటు ప్రజలకు అందేలా సోషల్ మీడియా కోఆర్డినేటర్లు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కోరారు తిరుమలగిరి తో పాటు నియోజకవర్గంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారం తో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అన్ని గ్రామాలలో సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ కమిటీ అధ్యక్షులు బానోతు రాము లునాయక్
యూత్ కాంగ్రెస్ నాయకులు కంబాల రాకేష్ ,రాములు రాకేష్ ,రషీద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కరపత్రాలను ఆవిష్కరించిన పోతగాని గోపాల్ గౌడ్



**ఉప్పల్, ఆగస్టు 29 ( నమస్తే హైదరాబాద్):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి వారి ఆదేశాల మేరకు ఉత్సవ సమితి వారి కరపత్రాలను నాచారం డివిజన్ లో ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ పూజలు అందుకుంటున్న ప్రతి గణపతి మండపానికి వెళ్లి వారికీ తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కల్చరల్ ఇంచార్జ్ మంజులవాణి, గందమల్ల గోపి,మొర నర్సింహారెడ్డి, యాదగిరి పార్వతి, కళావతి లావణ్య మరియు ఇతర కాలనీవాసులు భక్తులు పాల్గొనడం జరిగింది.

## పారిశ్రామిక అభివృద్ధితో ప్రగతి

ఆమదాలవలస, ఆగస్టు 29 పారిశ్రామిక అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభు త్వ డిగ్రీ కళాశాల అదనపు భవనాల నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. కళాశాలలో మళ్లీ సైన్స్ గ్రూపుల మంజూ రుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమ కావా లని సీఎంని కోరానని, థర్మల్ పవర్ ప్లాంట్ మంజూరుకు హామీ ఇచ్చారన్నారు. అయితే కొందరు అవగాహన లేక తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పవర్ ప్లాంట్ వల్ల దానికి అనుబంధంగా సిమెంట్ తదితర పరిశ్రమలు ఏర్పాటై పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.ఎన్ స్వామి, మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ తమ్మినేని గీతా సాగర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, పీఏసీఎస్ అధ్యక్షురాలు సిమ్మ మాధవి, ఎన్టీఆర్ వర్సిటీ డైరెక్టర్ చాపర సుధాకర్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టీడీపీ నేతలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాజీ వార్డ్ సభ్యుడు తోట మురళి కాంగ్రెస్‌లో చేరిక



**నమస్తే హైదరాబాద్ :** కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యుడు తోట మురళి ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సమక్షంలో తోట మురళి కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలతో మమేకమై పనిచేసే నిజమైన ప్రజా పార్టీ. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. గ్రామీణ స్థాయిలో పార్టీ బలపడటానికి తోట మురళి లాంటి నాయకుల చేరిక ఎంతో తోడ్పడుతుంది అని పేర్కొన్నారు..
టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగల ఏకైక పార్టీ కాంగ్రెస్. స్థానిక నాయకులు పార్టీలో చేరడం ద్వారా గ్రామ స్థాయిలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది" అని తెలిపారు.చేరిక అనంతరం తోట మురళి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించే శక్తి కాంగ్రెస్‌కే ఉంది. అభివృద్ధి, సంక్షేమం కోసం నేను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాను. నా గ్రామ ప్రజలతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను అని అన్నారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, తోట మురళి గారిని పార్టీ నాయకులు ఆహ్వానించారు..

# ప్రతి పౌరుడికి మౌలిక సదుపాయాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

**నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు..**

**ప్రజలందరూ అభివృద్ధికి భాగస్వాములై అధికారులకు, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు...**

**రూ.1 కోటి 50 లక్షల జీ దబ్ల్యూ ఎం సి సాధారణ నిధులతో నిర్మించబోయే బీ.టీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు...**









**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని రెడ్డిపురం గ్రామంలో విజయలక్ష్మి కాలనీ నుంచి సాయి కృప కాలనీ వరకు సాయి కృప కాలనీ నుండి ఎస్సారెస్పీ కెనాల్ వరకు సుమారు రూ.1 కోటి 50 లక్షల జీ దబ్ల్యూ ఎం సి సాధారణ నిధులతో నిర్మించబోయే బీ.టీ రోడ్డుకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు...
తొలుత ఎమ్మెల్యే నాగరాజు కు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికిన డివిజన్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు అధికారులు..
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...
"ప్రతి పౌరుడికి మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా రెడ్డిపురం గ్రామంలోని పలు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు, డ్రైనేజీ సమస్యకు ఇది శాశ్వత పరిష్కారం అవుతుంది. నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని తీసుకురావడానికి మీ అందరి సహకారం అవసరం. అంతటితో కాకుండా గ్రామ ప్రజల అభ్యర్థనలు, సమస్యలను పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములై ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. "ప్రజల సౌకర్యం కోసమే ప్రభుత్వం ప్రతి ఇంటి ఎదుట మంచి రోడ్లు, డ్రైనేజ్ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. ఈ బీటీ రోడ్ పనులు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. అభివృద్ధి అంటే కేవలం మాటలకే పరిమితం కాకుండా, కార్యరూపంలో కనబడాలి. అందుకే ఈ రోజు రూ. కోటి 50 లక్షల నిధులతో ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్నాం. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచిస్తున్నాను. ప్రజల సమస్యలు పరిష్కరించడం, వృద్ధి సాధించడమే నా ధ్యేయం అన్నారు... ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన సింగిలాల్, ఎనుమాముల ఏ ఎం సీ డైరెక్టర్ రైతు రాజు, హన్మకొండ మండల అధ్యక్షుడు మాదాసి అజయ్, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుట్ట తిరుపతి, జవహర్ నాయక్ తో పాటు డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు....

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్



**నమస్తే హైదరాబాద్ :** చీరాల: చీరాల టిడిపి క్యాంపు కార్యాలయం నందు శు క్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి మద్దూరి మహేంద్రనాథ్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొత్తం 90 అర్జీలు వచ్చాయని వాటిని సంబంధిత అధికారులకు పంపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమస్యలపై వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మహేంద్ర నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనార్ధన్, మండల అధ్యక్షులు పురుషోత్తం, నాగలక్ష్మి, పద్మిని, గాయత్రి, సయ్యద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ వైసీపీ యూత్ వింగ్ అధ్యక్షుడిగా రమేష్



**నమస్తే హైదరాబాద్ :** చీరాల: చీరాల నియోజకవర్గ టౌన్ యూత్ వింగ్ అధ్యక్షుడిగా రమేష్ ను నియమిస్తూ శుక్రవారం కేంద్ర వైసిపి పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. మొదటినుంచి రమేష్ వైసీపీలో క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రెండోసారి యూత్ వింగ్ అధ్యక్షుడిగా నియమించిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, తమ సమన్వయకర్త కరణం వెంకటేష్, కరణం బలరాం లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. టౌన్ లో వైయస్సార్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళతానని చెప్పారు.

# కవ్వంపల్లి రాజేశం దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు...



**నమస్తే హైదరాబాద్ :** కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించగా నేడు వారి దశదిన ఖర్మ కార్యక్రమంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి



తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, ఏనుమాముల ఏఎంసి డైరెక్టర్ రైతురాజు, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

# పలు కుటుంబాలను పరామర్శించిన జమ్మి లాల్




**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల మర్రికుంట తండా గ్రామపంచాయతీలో అంగన్వాడి సూపర్వైజర్ విమల కిషన్ వారి అత్తమ్మ ధ్వలీ, సీనియర్ ట్రాక్టర్ డ్రైవర్ అధ్యక్షుడు వారి నాన్న బుచ్చ నాయక్ కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ మరణించారు. బండ్లపల్లి గ్రామం లో అనారోగ్యంతో ఒకరు మరణించారు. వారికి తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమీ లాల్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరణించిన వారి కుటుంబాలకు ఓదార్చారు. వారి వెంట మర్రి కుంట తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, బండ్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ధరావతు టీకం, పిఎసిఎస్ డైరెక్టర్ బానోతు కృష్ణ నాయక్, సంత్ సేవలల్ మహారాజ్ మండల కమిటీ అధ్యక్షులు బానోతు రాములు నాయక్, కోక్యా నాయక్ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు సుధాకర్, యాకూబ్ నాయక్, కిషన్ నాయక్, రాకేష్, దుపటి మల్లయ్య, వాల్యా, గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యజమాని కొల్లూరి వెంకటేశ్వర్లును సన్మానించిన కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన కొల్లూరు వెంకటేశ్వర్లు (41) ఆటో నడుపుతూ జీవనోపాధి పొందుతున్నాడు.

ఆ క్రమంలో నిన్న శుక్రవారం రోజు హుజూర్నగర్ రోడ్డు లో ఉన్నటువంటి అమృత హాస్పిటల్ వద్ద ఒక వృద్ధ మహిళని ఆటోలో ఎక్కించుకొని ఆ తదుపరి ఆమెను బస్టాప్లో వదిలి వెళ్ళినాడు. ఆ మహిళ లక్ష రూపాయల నగదు గలిగిన బ్యాగును ఆటోలో మర్చిపోవడం జరిగింది. సదరు బ్యాగును గమనించిన కొల్లూరు వెంకటేశ్వర్లు నిజాయితీగా అట్టి బ్యాగును తిరిగి అ మహిళ దగ్గరికి వెళ్లి బ్యాగు తో సహా నగదును తిరిగి ఇవ్వడం జరిగింది. స్వార్థంతో కూడిన సమాజంలో ఇటువంటివారు ఉండటం చాలా అరుదు. ఇలాంటి వ్యక్తికీ నిస్వార్ధంగా నిజాయితీగా తనకు దొరికిన లక్ష రూపాయల నగదును తిరిగి యజమానికి అప్పగించిన కొల్లూరు వెంకటేశ్వర్లు ని శుక్రవారం కోదాడ డి.ఎస్.పి ఎం. శ్రీధర్ రెడ్డి వ్యక్తిగతంగా తన కార్యాలయానికి ఆహ్వానించి వారి కుటుంబ సభ్యులకు సమక్షంలో సన్మానించి అభినందించడం జరిగింది.

కోదాడ ప్రజలు సదరు వెంకటేశ్వర్లు ఆటో నెంబర్ టీఎస్ 04 యుసి 8998 లో ప్రయాణం చేసి తనకు తగిన గుర్తింపును ఇచ్చి గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డి.ఎస్పి శ్రీధర్ రెడ్డి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**ఘట్కేసర్ ఆగస్టు 29 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండాపూర్ లోని పుడమి స్కూల్ దగ్గర గల పశువులు మేసే భూమిలో గుర్తుతెలియని వ్యక్తి పడి ఉన్నాడని సమాచారం రాగా, ఘట్కేసర్ పోలీస్ లు వెంటనే అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు, అతని వయస్సు 70 నుంచి 75 మధ్య ఉన్నట్లు, మృతుని శరీరం పై నాలుగు గీతలు కలిగిన హాఫ్ షర్ట్, తెల్లని పంచ కలిగి ఉన్నారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, రెండు రోజుల క్రితం మరణించిన నట్టుగా పైకి కనిపిస్తుంది అని అన్నారు. ఇట్టి వ్యక్తి గురించి ఆచూకీ తెలిసినవారు కింద ఇచ్చిన ఫోన్ నెంబర్లకు సమాచారం అందించగలరు, నమ్మదగిన సమాచారం అందించిన వ్యక్తికి తగిన ప్రోత్సాహంగా బహుమతి అందించబడును. సంప్రదించాల్సిన నెంబర్లు ఘట్కేసర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 8712662178, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 8712662185, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ 8712662705.

# పెద్దారవీడు మండలం పోలీస్ స్టేషన్ ఎస్సై గా నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి సాంబశివరావు , ని శల్వలతో సత్కరించారు




**నమస్తే హైదరాబాద్ :** పెద్దారవీడు మండలం పోలీస్ స్టేషన్ ఎస్సై గా నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి సాంబశివరావు , ని శల్వలతో సత్కరించారు ఎద్దారవీడు మండల వైఎస్ఆర్సిపి నాయకులు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వెన్నా శివ కృష్ణారెడ్డి,జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కేశయ్య గౌడ్,నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు గుర్రం ముత్యాలయ్య యాదవ్, మండల యువ నాయకులు ఏర్వ శేష సేనా రెడ్డి ,మండల వైస్ కన్వీనర్,జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ తోకల ఆవులయ్య యాదవ్ ,వైస్ ఎంపీపీ లు గుండారెడ్డి వెంకటేశ్వర రెడ్డి,పోటు గంగయ్య యాదవ్, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు, రేగుమాని పల్లి సర్పంచ్ పాలగిరి వెంకట రామాంజిరెడ్డి సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు,సుంకేసుల సర్పంచ్ గుడ్డెపోగు రమేష్ ,సానికవరం సర్పంచ్ మూల రమణారెడ్డి,కంభంపాడు సర్పంచ్ బెజవాడ ఆదాం,ఎంపీటీసీలు, గొట్టం గోపాల్ రెడ్డి, నాయకులు షేక్ జైలునుర్దీన్,అల్లు వెంకటేశ్వరరెడ్డి,పుల్లారెడ్డి,వెంకటరెడ్డి,రాజశేర్ రెడ్డి,యువ నాయకులు అల్లు బాలరామిరెడ్డి, మారాంరెడ్డి శివారెడ్డి,సింగారెడ్డి శివారెడ్డి,కొల్లి వెంకటేశ్వర్లు తదితరులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగినది...

# హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ సేవలు భారతావనిలో మరువలేనివి!

## మేజర్ ధ్యాన్ చంద్ సేవలను కొనియాడిన ఏ.కేయూ. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి

**నమస్తే హైదరాబాద్ :** హాకీ మాంత్రికుడు, భారత మాజీ మేజర్ ధ్యాన్ చంద్ భారతావనికి అందించిన నిరుపమాణమైన సేవలు మరువలేనివని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెచ్.ఓ.డి. ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి అన్నారు. స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాల ప్రాంగణంలో ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరుల సూచనల మేరకు మేజర్ ధ్యాన్ చంద్ 120వ జయంతి వేడుకలలో భాగంగా "జాతీయ క్రీడా దినోత్సవాన్ని" వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి తోబాటు బోధన, బోధనేతర సిబ్బంది మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ఏ.కే.యూ. ఓ.ఎస్డి ప్రొఫెసర్ జి. రాజ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యాన్ చంద్ కు హాకీ ఆటలో ఉన్న అత్యుత్తమమైన అనుభవం, ప్రజ్ఞా పాఠవాల ద్వారా ఒలంపిక్ పోటీలలో అనేక పర్యాయాలు బంగారు పతకాలను సాధించడం జరిగిందని పేర్కొన్నారు.హాకీ క్రీడాకారుని గానే కాకుండా భారత రక్షణ దళంలో మేజర్ గా పని చేసి దేశానికి ఎనలేని సేవలు చేశారని, ఆయన సేవలు భారతావని ఎన్నటికీ మరువలేనిదని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి తెలిపారు. అంతే కాకుండా ఉమ్మడి ప్రకాశం జిల్లా క్రీడలకు, క్రీడాకారులకు పుట్టినిల్లు వంటిదని, అటువంటి ఉమ్మడి ప్రకాశం జిల్లా, ఒంగోలులో నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు ప్రతి ఒక్క క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆమె సూచించారు. గతంలో ప్రతిభవంతులైన క్రీడాకారులకు ఇస్తున్న రాజీవ్ ఖేల్ రత్న అవార్డును మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్నగా మార్పు చేసి అందించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.ఎన్.ఎస్. ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ ముందుగా రక్షణ శాఖలో ఉద్యోగిగా చేరిన మేజర్ ధ్యాన్ చంద్ తనకు హాకీ ఆటపై ఉన్న మక్కువతో ఎంతగానో రాణించి ప్రపంచ స్థాయిలో అత్యుత్తమ క్రీడాకారుల నుంచి ప్రశంసలు పొందిన ఘనత ఆయనకు మాత్రమే దక్కిందని అన్నారు. అందువల్లే ఆయన పుట్టిన రోజును భారత జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం



ఆంధ్ర కేసరి యూనివర్సిటీ తరుపున యూనివర్సిటీ, సౌత్ జోన్ విశ్వ విద్యాలయాల స్థాయి, జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు బంగారు,వెండి పతకాలను సాధించడం శుభ పరిణామమని అన్నారు.ఈ. సందర్భంగా పలువురు మేజర్ ధ్యాన్ చంద్ భారతావనికి, క్రీడా ప్రపంచానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సి.ఈ., డి.ఓ.ఏ. డైరెక్టర్ ప్రొఫెసర్ జి. సోమ శేఖర, డీన్ అకాడమిక్స్ డాక్టర్ కే. గంగాధర్, వ్యాయామ విద్యా విభాగం అధ్యాపకులు డాక్టర్ సయ్యద్ ఆశీఫుద్దీన్, అడపాల.వెంకటేశ్వర్లు తోబాటు వివిధ విభాగాలకు చెందిన బోధన, బోధనేతర సిబ్బంది, పలువురు క్రీడాకారులు, ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి చెందిన ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, విద్యార్థునీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఎరువులు అధిక రేట్లకు అమ్మితే చర్యలు: కలెక్టర్ వెంకట మురళి



**నమస్తే హైదరాబాద్ :** కలెక్టరేట్ లో ఎరువుల మానిటరింగ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెంకట మురళి శుక్రవారం తెలిపారు. జిల్లాలో డీలర్లు రైతులకు ఎరువులు అందించకపోయిన, నిర్దేశించిన ధరలకంటే ఎక్కువ రేట్లకు అమ్మిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకట మురళి హెచ్చరించారు. డీలర్లు ఎక్కువ రేట్లకు ఎరువులు అమ్మితే రైతులు 8247040131 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. నకిలీ ఎరువులు విక్రయించిన, కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం: కమిషనర్ రవీంద్ర



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని మున్సిపల్ సమావేశం హాలు నందు శనివారం సాధారణ సమావేశం చైర్మన్ అధ్యక్షతన జరుగుతుందని కమిషనర్ రవీంద్ర శుక్రవారం తెలియజేశారు. ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాల్ లో జరిగే సమావేశానికి అధికారులు, కౌన్సిలర్లు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. అధికారులు పూర్తి సమగ్ర నివేదికతో రావాలని కమిషనర్ రవీంద్ర తెలియజేశారు.

# నేడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటన వివరాలు



**నమస్తే హైదరాబాద్ :** మార్టూరులో శనివారం అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొంటారని క్యాంప్ కార్యాలయ ప్రతినిధి ప్రకటన ద్వారా తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం క్యాంప్ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందిస్తారని చెప్పారు. నూతనంగా నియమితులైన అంగన్వాడి సహాయకులు, కార్యకర్తలకు అపాయింట్మెంట్ లెటర్స్ అందజేస్తారని తెలిపారు. అనంతరం స్త్రీ శక్తి మహిళా సదస్సులో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. కావున కూటమి నాయకులు, కార్యకర్తలు గమనించాలని కోరారు.

# బోరుకు మరమ్మత్తులు తొలిగిన నీటి సమస్య

## మున్సిపల్ కమిషనర్ అనూషకు అభినందనలు



**నమస్తే హైదరాబాద్ :** పట్టణములోని శ్రీ ఈత ముక్కల జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో ఎట్టి కేలకు బోరుకు మరమ్మత్తులను మున్సిపల్ సిబ్బంది చేపట్టారు. భక్తులు ఆలయానికి ప్రతినిత్యం పదు లసంఖ్యలో రాకపోకలు చేస్తుంటారు. సమస్యను మున్సిపల్ కమిషనర్ కె .అనూష దృష్టికి క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు తీసుకెళ్లారు. ఎట్టికేలకు బోరుకు మరమత్తుల పనులనుచేపట్టారు. కమీషనర్ అనూషకు పలువురు అభినందనలను తెలియజేశారు.

# ఘనంగా సాదిక్ పుట్టినరోజు వేడుకలు

**నమస్తే హైదరాబాద్ : :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పెదకూరపాడు తెదేపా మాజీ ఎంపీటీసీ ముంతాజ్ కుమారుడు సాదిక్ పుట్టినరోజు వేడుకలు గ్రామంలోని ముంతాజ్ స్వగృహంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా సాదిక్ కేక్ కట్ శుభాకాంక్షలు తెలిపారు సాదిక్ స్నేహితులు సాదిక్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని వారి కుటుంబం కలకాలం వర్ధిల్లాలని బర్తడే శుభాకాంక్షలు తెలిపారు



# కొమరోలు పోలీస్ స్టేషన్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు.





**నమస్తే హైదరాబాద్ :** కొమరోలు పోలీస్ స్టేషన్ లో వినాయక చవితి పండుగ వేడుకలు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు పోలీస్ స్టేషన్ ఆవరణలో విగ్రహాన్ని ఏర్పాటుచేసి పోలీసుసిబ్బందిపూజలునిర్వహించారు. పూజాకార్యక్రమాలఅనంతరం గణపయ్యను ఊరేగింపుగా తీసుకువెళ్లి బాదినేనిపల్లి పులి వాగులో ఎస్సై నాగరాజు, ఏఎస్ఐ మునఫ్, పోలీసు సిబ్బంది కలిసి నిమగ్నం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు యువత కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయాన్నే త్వరగా వినాయక చవితి వేడుకలు ముగించిన ఎస్సై నాగరాజు పోలీసు సిబ్బంది మధ్యాహ్నం నుంచి కొమరోలు పట్టణంలో జరిగే గణేష్ నిమజ్జనం వేడుకలకు పటిష్ట బందోబస్తు కార్యక్రమాన్నిచేపట్టారు. ఎక్కడఎటువంటిఅవాంఛనీయమైన సంఘటనలుచోటుచేసుకోకుండా గణేష్ నిమజ్జనంపూర్తిఅయ్యేవరకు పర్యవేక్షిస్తుంటామని ఎస్ఐ నాగరాజు అన్నారు.....

# తెలుగు తేజం పురస్కారానికి ఎంపికైన 75 తాళ్లూరు హెచ్ఎం

**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75 త్యాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డికి "తెలుగు తేజం" పురస్కారంను ఇస్తున్నట్లు అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక,సామాజిక సేవా సంస్థ "శ్రీ శ్రీ కళావేదిక" వారు ప్రకటించారు.ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయులుగా,వ్యాస కర్తగా,కవిగా సాహిత్య రంగానికి చెస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని శ్రీనివాస రెడ్డికి ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతి-తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 31వ తేదీన పల్నాడు జిల్లా, నరసరావుపేటలో అంగ రంగ వైభవంగా నిర్వహించనున్న

సాహిత్య మహొత్సవంలో వివిధ రంగాల్లోని ప్రముఖ వ్యక్తులు పాల్గొని ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తారు.ఈ పురస్కారానికి ఎంపికైన శ్రీనివాస రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయులు సంఘ గుంటూరు,పల్నాడు జిల్లా అధ్యక్షులు తిరుమలేష్,గోవింద రాజులు,ప్రముఖ విద్యావేత్త బి. శివరామయ్య,పల్నాడు జిల్లా ఫ్యాప్టో కో చైర్మన్ టి.చంద్రయ్య, ఎస్.ఎంసి చైర్ పర్సన్ బి.చంద్ర కుమారి,గ్రామ పెద్దలు,పాఠశాల ఉపాధ్యాయులు,పలువురు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.







# ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో గుంతలు పూడ్చిన అధికారులు





**నమస్తే హైదరాబాద్ :** నిన్న క్రైమ్ కౌంటర్ దినపత్రికలో రోడ్లపై గుంతలు పట్టించుకునే అధికారులు లేరు అనే శీర్షికపై పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ స్పందించారు వెంటనే రోడ్లపై గుంతలను పూడ్చుల్సిందిగా ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు శుక్రవారం అమరావతి సత్తనపల్లి కాలచక్ర మార్గంలో పెదకూరపాడు గ్రామంలోని మసీదు దగ్గరలో రోడ్లపై ఉన్న గుంతలు అధికారులు పూడ్చి వేశారు వెంటనే పరిష్కారం చేపట్టిన పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో.. బి ఎన్ ఆర్

## బోయల్ల నారాయణరెడ్డిని సత్కరించిన కమిటీ సభ్యులు




**నమస్తే హైదరాబాద్ :** ప్రతి సంవత్సరం పాములు పట్టణంలోని భగత్ సింగ్ వీధి నందు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలను జరుపుతారు. సంవత్సరం వినాయక చవితి వేడుకలకు గణనాధుని, అన్న వితరణ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు సి ఎస్ పురం మాజీ సింగల్ విండో చైర్మన్ బోయల్ల నారాయణరెడ్డి 100116 రూపాయల ను కమిటీ వారికి అంద చేయడం జరుగుతుంది. అందులో భాగంగా మూడో రోజు గణనాధుని పూజలో పాల్గొని, అనంతరం 2000 మందికిపైగా అన్న వితరణ కార్యక్రమం జరిపారు .ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిలుగా పామూరు మండల తహసిల్దార్ వాసుదేవరావు, పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్,పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ కుమార్ మరియు ,సి య స్ పురం సబ్ ఇన్స్పెక్టర్, పంచాయతీ ఈవో అరవింద్ రెడ్డి, డాక్టర్ గద్దె ఏడుకొండలు , డాక్టర్ బోయల్ల విష్ణువర్ధన్ రెడ్డి,టిడిపి శ్రేణులు వరి కూటి చిరంజీవి, వరికూటీ హనుమంతరావు, తోట రవికుమార్, కొండ నరసింహులు, మెంటా నరసింహారావు, పిడుగు శ్రీనివాసులు, ఓగురి ఏడుకొండలు, వాయునేని రాఘవ, గుత్తి మహేష్, పసుపులేటి నారాయణ, వజ్రం బాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు నీరుకట్టు రసూల్ ఆధ్వర్యంలో కమిటీ బృందం బోయల్ల నారాయణరెడ్డిని, అతిథులను ఘనంగా సత్కరించారు.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు వేళాయే..

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి ఐదు రోజుల పాటు జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశాలకు అధికార విపక్షాలు అస్త్ర శస్త్రాలు రెడీ చేసుకున్నాయి. కాళేశ్వరం కమిషన్ నివేదికను సభలో ప్రవేశపెట్టి బీఆర్ఎస్ అవినీతిని ప్రజలకు వివరిస్తామంటోంది ప్రభుత్వం. నివేదికపై సుదీర్ఘంగా చర్చించి బీఆర్ఎస్‌ను కేసీఆర్, హరీష్‌రావును దోషులుగా నిలబెట్టాలని భావిస్తోంది.

కాళేశ్వరం నివేదికతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పన, యూరియా కొరత, ఓట్ చోరీ అంశాలపై బీజేపీని కార్నర్ చేసేందుకు స్కెచ్ గీసింది అధికార పార్టీ. రిజర్వేషన్లపై ప్రభుత్వం ఈ సమావేశాల్లోనే కీలక ప్రకటన చేసే అవకాశముంది.మరోవైపు ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన 665 పేజీల రిపోర్ట్‌ను సభలో ప్రవేశపెట్టాకే చర్చ మొదలుపెట్టాలని డిమాండ్ చేస్తోంది బీఆర్ఎస్. కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు అనుమతించాలని ఇప్పటికే స్పీకర్‌ను కోరింది బీఆర్ఎస్ పార్టీ. అసెంబ్లీ వేదికగా కాళేశ్వరంపై జరుగుతున్న కుట్రలను ప్రజలకు వివరిస్తామంటున్నారు బీఆర్ఎస్ నేతలు..అప్పుల అంశంతో పాటు ఎరువులపైనా ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ డిసైడ్ అయింది. ఎరువుల కొరతకు ప్రభుత్వ అసమర్థతే కారణమన్న విషయాన్ని సభ ద్వారా ప్రజలకు తెలియజేస్తామన్నారు హరీష్ రావు.అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను దీటుగా ఎదుర్కోవాలని ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు. కాంగ్రెస్ ఆరుగ్యారంటీలపై నిలదీయాలన్నారు. కాళేశ్వరం విషయంలో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్‌ను టార్గెట్ చేయనున్నారు బీజేపీ నేతలు. ముస్లిం రిజర్వేషన్ తొలగించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సభలో పట్టుబడతామన్నారు బీజేపీ ఎమ్మెల్యేలు..



# రాష్ట్రంలో రామరాజ్యం నడుస్తుంది గొర్రె ముచ్చు చిన్నారావు

**నమస్తే హైదరాబాద్ ::** ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలన రామరాజ్యంగా కొనసాగుతుందని భారతీయ హిందుస్థాన్ జనతా పార్టీ వ్యవస్థాపకులు బాపట్ల జిల్లాకు చెందిన గొర్రె ముచ్చు చిన్నారావు శుక్రవారం అన్నారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు ప్రజలకు హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని తెలిపారు

వృద్ధులకు నెలకు ?4000 పెన్షన్, ప్రతి సంవత్సరం మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకం, రైతులకు అండగా అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని అన్నారు.

ముఖ్యంగా మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకం అక్కచెల్లెమ్మలందరికీ ఎంతో ఉపయోగపడుతోందని... రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా స్వేచ్ఛగా ప్రయాణించే వీలు కల్పించడం గొప్ప నిర్ణయం అని చిన్నారావు అభివర్ణించారు.

మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారు.

ఈ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక బలాన్ని ఇవ్వడమే కాకుండా సమాజంలో మరింత గౌరవాన్ని కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు భారతీయ హిందుస్థాన్ జనతా పార్టీని కూటమి ప్రభుత్వానికి మద్దతునిచ్చిన పార్టీగా గౌరవ చంద్రబాబు గారు మహా నాయకులు పవన్ కళ్యాణ్ గారు లోకేష్ గారు



గుర్తించాలని తెలిపారు మంత్రి అనగాని ద్వారా ప్రభుత్వానికి దగ్గర యామని చెప్పారు నామినేటెడ్ పదవుల్లో హిందుస్థాన్ జనతా పార్టీకి ఏదో ఒక పదవి ఇచ్చి గౌరవించాలని చంద్రబాబుని అర్థిస్తున్నామని చిన్నారావు అన్నారు

# ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావుకు ఆహ్వానం



**నమస్తే హైదరాబాద్** ,పట్టణంలో సెప్టెంబర్ 2వ తేదీన ఇస్లాంపేట షాదీ ఖానాలో జరిగే యూనియన్ సమావేశానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును శుక్రవారం కలిసి ఆహ్వానించారు.సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ సమావేశానికి డిజైన్స్ వర్కర్స్ హాజరు కావాలనియూనియన్ కమిటీ సభ్యులు పిలుపు నిచ్చారు.

# అనధికార లే-అవుట్లలో ప్లాట్లను క్రమబద్ధీకరించుకోండి !

## -కావలిఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** అనధికార లే%-%అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. నెల్లూరులోని నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) అమల్లోకి వచ్చిందని, అనధికార లే%-%అవుట్లలో ప్లాట్లు కలిగిన వారు మార్కెట్ విలువలో 7 శాతం చెల్లించి వాటిని క్రమబద్ధీకరించుకోవాలన్నారు. ఇలా చేస్తే భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు రుణాలు పొందే వీలుంటుందని, భవన అనుమతులు సులభంగా లభిస్తాయని తెలిపారు. తెలిసి, తెలియక అనధికార ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. నెల్లూరు జిల్లాలో వివిధ మండలాల్లో పెద్ద ఎత్తున లే%-%అవుట్లు ఏర్పడ్డాయని, వీటిని రెగ్యులర్ చేసుకుంటే ప్లాట్ యజమానులు న్యాయబద్ధంగా లాభాలు పొందగలరని తెలిపారు. ప్రస్తుతం కావలి నియోజకవర్గంలోనే దాదాపు 825 ఎకరాల వరకు అనధికార లే%-%అవుట్లు ఉన్నాయని, వీటిని క్రమబద్ధీకరిస్తే ప్రతి పేదవాడికి ధైర్యం కలుగుతుందని, అవసరమైతే ఆస్తిని అమ్ముకునే అవకాశం కూడా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇంటి నిర్మాణ సమయంలో చెల్లించాల్సిన 14 శాతం కంటే ఇప్పుడు కేవలం 7 శాతం




మాత్రమే చెల్లిస్తే ప్లాట్ రెగ్యులరైజ్ అవుతుందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి నారాయణ నాయకత్వంలో జిల్లాలో లేఅవుట్లన్నీ రెగ్యులర్ అయ్యేలా చర్యలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలందరికీ అభివృద్ధి అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలనుతెలిపారు.

# వైఎస్ఆర్సిపి ఐ టి విభాగం కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎం. మాల్యాద్రి



**నమస్తే హైదరాబాద్ :** నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి ఐటీ విభాగం కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా లింగసముద్రం పంచాయతీ పరిధిలోని జంపాల వారి పాలెం వైసిపి నాయకులు మట్టే మాల్యాద్రిని ఎన్నుకున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి లింగసముద్రంలో పార్టీ నిర్మాణంలోనూ,పార్టీ అభివృద్ధిలోనూ కృషి చేసిన మాల్యాద్రి కి సరైన గౌరవం దక్కింది.వైస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై. యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఐటీ విభాగ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించినందుకు నియోజకవర్గం ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కి కృతజ్ఞతలను తెలియజేశారు.తనపై నమ్మకం ఉంచి ఈ పదవికి ఎంపిక చేసినందుకు గాను లింగసముద్రం మండలంలో పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తాను.మండలం తరుపున జిల్లా కమిటిలో స్థానం కల్పించేందుకు సంహరించిన వైసిపి మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, నియోజకవర్గం వైస్సార్సీపీ టియూసి అధ్యక్షులు మట్టే వేణుగోపాల్, పార్టీ సీనియర్ నాయకులు పిచ్చపాటి తిరుపతిరెడ్డి కి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ షఫీ కి కృతజ్ఞతలను తెలియ జేశారు.

# కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని పూజ కార్యక్రమంలో పాల్గొన్న.... చైర్మన్

## సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రారెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని జైపాల్ రెడ్డిని పరమశించిన... ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ....





**నమస్తే హైదరాబాద్ :** ఉప్పునుంతల మండలం తిర్మలాపూర్ గ్రామంలో కీ.శే.రామచంద్రా రెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం జైపాల్ రెడ్డి కి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అనంతరం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని

ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గణపతి పూజా కార్యక్రమంలోపాల్గొన్న...

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు.టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.పూజా కార్యక్రమం అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి,విఘ్నేశ్వరుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రాంత ప్రజలందరు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది..

ఈ కార్యక్రమంలో..

ఐక్యత ఫౌండేషన్ సభ్యులు.రేవంత్ మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఆసిఫ్ అలీ తో పాటు,

ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి,నరేందర్ గౌడ్,రఘు,యువజన కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్ బాబా,గణేష్,యాదయ్య,కొండల్ యాదవ్,రమేష్ నాయక్,శ్రీపతి,శేఖర్,శ్రీను, నాగిళ్ల శివ,బాస్కర్ .తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు!!





**నమస్తే హైదరాబాద్ :**గత మూడు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులు శుక్రవారం నిమజ్జనానికి బయలుదేరారు. ప్రత్యేక మండపాలు, పూజలు జరుగగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మండలంలో అధికారుల ఆంక్షల నడుమ మండపాలు ఏర్పాటు చేసుకుని విగ్రహాలను నిలుపుకోగా మూడు రోజులుగా పూజలు అందుకున్న వినాయకుడు మండపాల నుంచి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్ళి నిమజ్జనం అయ్యారు. పెద్దవడుగూరు మండలంలోని వంక వీధి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు ఈసందర్భంగా వినాయకుడి దగ్గర నిర్వహించిన వేలంపాటల్లో స్వామి వారి లడ్డూ 12900 రూపాయలకు నాగ భార్గవ రెడ్డి దక్కించుకున్నారు

# పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష వ్యవహారిక ఉద్యమకారుడు శ్రీ గిడుగు రామ్మూర్తి, పంతులు జయంతి, హాకీ మాంత్రికుడు భారతదేశానికి మూడుసార్లు ఒలంపిక్ అవార్డు తీసుకొచ్చిన ధ్యాన్చంద్ జయంతి లను పురస్కరించుకొని, చిలుకూరు పిఎంసి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆటలాడించేటటువంటి వ్యాయామ ఉపాధ్యాయురాలను సన్మానించుకోవడం జరిగింది. పిల్లలు మానసిక ఉల్లాసానికి ఆటలాడాలని సూచించడం జరిగింది.




# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు!!



**నమస్తే హైదరాబాద్ :** గత మూడు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులు శుక్రవారం నిమజ్జనానికి బయలుదేరారు. ప్రత్యేక మండపాలు, పూజలు జరుగగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మండలంలో అధికారుల ఆంక్షల నడుమ మండపాలు ఏర్పాటు చేసుకుని విగ్రహాలను నిలుపుకోగా మూడు రోజులుగా పూజలు అందుకున్న వినాయకుడు మండపాల నుంచి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్ళి నిమజ్జనం అయ్యారు.

# మేజర్ ధ్యాన్ చంద్ గిడుగు వెంకట రామమూర్తికి ఘన నివాళులు

**నమస్తే హైదరాబాద్ :**మేజర్ ధ్యాన్ చంద్, గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి వేడుకలను పెదకూరపాడు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హెచ్ఎం రమణ మాట్లాడుతూ సాధించిన వ్యక్తిగా ధ్యాన్చంద్ భారత ప్రజల హృదయాలలో నిలిచిపోతారని ఎప్పటికీ ఆయన పేరు మీద ధ్యాన్చంద్ ఖేల్ రత్న అవార్డులను అందిస్తారని తెలియజేశారు అలానే గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు భాషను ప్రపంచ నలు దిశల చాటిన వ్యక్తిగా, తెలుగు భాష పై పట్టు ఉన్న వ్యక్తిగా, తెలుగు పట్ల అసహనం వ్యక్తపరిచే వారిపట్ల అగ్గిపిడుగుగా వ్యవహరించే వారిని తెలిపారు ఆయన మృతిని మాతృభాషా దినోత్సవం గా జరుపుకోవాలని గొప్పదనం అన్నారు వారు మన మధ్య లేకపోయినా వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి బాటలో విద్యార్థులంతా ప్రయాణించి మంచి పేరు తెచ్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు అన్నారు


# సినిమా



## విశాల్ ఆస్తులు ఎన్ని కోట్లు ఉన్నాయో తెలుసా..

తమిళ చిత్రపరిశ్రమలోని స్టార్ హీరోలలో విశాల్ ఒకరు. ఎక్కువగా యాక్షన్ సినిమాలతో వరుస హిట్స్ అందుకున్నారు. దాదాపు 24 ఏళ్లుగా సినీరంగంలో చక్రం తిప్పుతున్న విశాల్.. కొన్ని నెలలుగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో నటి సాయి ధన్సికను పెళ్లి చేసుకోబోతున్నట్లు ఇటీవల అధికారికంగా ప్రకటించారు. వీరిద్దరి వివాహం ఈ ఏడాది చివర్లో జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆగస్ట్ 29న ఇరు కుటుంబ సభ్యుల సమక్షంలో ఇద్దరి నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఇందుకు సంబంధించిన ఫోటోస్ తన ఇన్ స్టాలో విశాల్ షేర్ చేయడంతో క్షణాల్లో వైరల్ గా మారాయి. దీంతో ఇప్పుడు విశాల్ పెళ్లి తేదీ, అతడి పర్సనల్ లైఫ్, ఆస్తుల గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు.విశాల్ వయసు 47 సంవత్సరాలు. గ్రానైట్ వ్యాపారవేత్త జీకే రెడ్డి, జానకీ దేవి దంపతులకు జన్మించారు. ఆయన సోదరుడు విక్రమ్ కృష్ణ సైతం నటుడు, నిర్మాతగా కొనసాగుతున్నారు. దాదాపు 24 ఏళ్లు సినిమా ప్రపంచంలో ఉన్నారు విశాల్. ఇప్పటివరకు తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను అందించారు. అలాగే 2013లో విశాల్ ఫిల్మ్ ఫ్యాక్టరీ అనే నిర్మాణ సంస్థను స్థాపించి నిర్మాతగానూ సక్సెస్ అయ్యారు. నివేదికల ప్రకారం విశాల్ ఆస్తులు రూ.25 కోట్లు. చెన్నైలోని లయోలా కళాశాలలో విజువల్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ పొందారు. సినిమాల్లోకి రాకముందు కూతు పి పట్టరై అనే నాటక బృందంలో చేరారు.ఇక విశాల్ కార్ కలెక్షన్ విషయానికి వస్తే.. అతడి దగ్గర జాగ్వార్ %శఖీ%, ఆడి %ూ7, దీవీఔ శ%6, టయోటా ఇన్నోవా క్రిస్టా వంటి విలాసవంతమైన కార్లు ఉన్నాయి. విశాల్ కు డ్రైవింగ్ అంటే చాలా ఇష్టం. ఇక విశాల్ పెళ్లి చేసుకోబోయే సాయి ధన్సిక వయసు ప్రస్తుతం 35 సంవత్సరాలు. ఇప్పటికే తమిళం, తెలుగులో పలు సినిమాల్లో నటించింది. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కబాలి చిత్రంతో ఫేమస్ అయ్యింది.





## వాసనగా ఉందని ఇంగువను దూరం పెడుతున్నారా..?

ఇంగువలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కనిపిస్తాయి. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇంగువ తీసుకోవడం వల్ల గ్యాస్, ఉబ్బరం, ఆమ్లత్వం వంటి సమస్యలు తగ్గుతాయి. ఆహారంలో ఇంగువను చేర్చుకోవడం వల్ల శరీరంలోని బ్యాక్టీరియా నశించిపోతుందని మీకు తెలుసా. ఇందులో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే, ఇంగువ తీసుకోవడం వల్ల కడుపు, ప్రేగులు ఆరోగ్యంగా ఉంటాయి.

ఇంగువలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి జలుబు, దగ్గు నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి. ఇంగువ తీసుకోవడం వల్ల కఫం, శ్లేష్మం తగ్గుతాయి. ఇంగువలో యాంటీ-ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయని మీకు తెలుసా, ఇవి క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడతాయి. ఇంగువ తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాలు పెరగకుండా నిరోధించవచ్చు.

చర్మాన్ని మెరిసేలా చేయడానికి, మీ ఆహారంలో ఇంగువను చేర్చండి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇంగువ తీసుకోవడం వల్ల మొటిమలు, తామర వంటి చర్మ సమస్యలు తగ్గుతాయి. నోటి సమస్యల నుండి ఉపశమనం పొందడానికి, మీ ఆహారంలో ఇంగువ తీసుకోండి. దీన్ని తినడం వల్ల దంతక్షయం తగ్గుతుంది. అలాగే, ఇది చిగుళ్ల సమస్యలలో ఉపశమనం ఇస్తుంది.



## గుడ్లు తినడం వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయా?

గుడ్డు అద్భుతమైన ఆహారాలలో ఒకటి. గుడ్డు ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే, ప్రతిరోజు ఉదయం ఉడికించిన గుడ్లు తినడం అలవాటు చేసుకోవాలని చాలా మంది నిపుణులు అంటున్నారు. గుడ్డు చిన్నగా కనిపించినప్పటికీ, గుడ్లలో అవసరమైన దానికంటే ఎక్కువ పోషకాలు ఉంటాయి . ముఖ్యంగా గుడ్లలో ప్రోటీన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది . దీని కారణంగా , గుడ్లను అధిక పోషకమైన ఆహారంగా పరిగణిస్తారు. గుడ్లు తినడం వల్ల ఇన్ని ఈ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నా.. వీటిని ఎక్కువగా తినడం వల్ల కొంతమందికి దుష్ప్రభావాలు కూడా ఉంటాయి. అయితే గుడ్డు అధికంగా తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయా లేదా అనే దానిపై చాలా మంది అయోమయంలో ఉన్నారు. ఈ ప్రచారంలో ఎంతవరకు నిజముందో తెలుసుకుందాం.

గుడ్లు తినడం వల్ల గ్యాస్ట్రిటిస్ వస్తుందా?

కొంతమందికి గుడ్లు తిన్న తర్వాత కడుపులో గ్యాస్ వస్తుంది. (ఇది అందరితో కాదు) గుడ్లలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియ సమయంలో గ్యాస్‌గా మారుతుంది. దీనివల్ల ఉబ్బరం వస్తుంది. గుడ్లలో ప్రోటీన్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రోటీన్ జీర్ణం కావడానికి చాలా సమయం తీసుకుంటుంది. ఈ ప్రక్రియ అధిక గ్యాస్ట్రిక్ ఏర్పడటానికి దారితీస్తుంది. కాబట్టి మీరు ఒకేసారి ఎక్కువ గుడ్లు తింటే మాత్రమే ఈ గ్రాస్ట్రిక్ సమస్య వస్తుంది.

గుడ్లు జీర్ణ సమస్యలను కలిగిస్తాయా?

కొంతమందికి గుడ్డులోని తెల్లసొన అంటే అలెర్జీ ఉంటుంది ఎందుకంటే అవి గ్యాస్, ఉబ్బరం కలిగిస్తాయి. పేగులోని మంచి బ్యాక్టీరియా సమతుల్యతలో లేకపోతే గ్యాస్ట్రిక్ సమస్యలు పెరుగుతాయి. కొంతమందికి గుడ్డు ప్రోటీన్‌ను జీర్ణం చేయడానికి ఎంజైమ్‌లు లేకపోవడం వల్ల జీర్ణ సమస్యలు, గ్యాస్ట్రిటిక్ వస్తుంది. సగం ఉడికించిన లేదా పచ్చి గుడ్లు తినడం వల్ల కూడా గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. అవి జీర్ణం కావడం కూడా కష్టం. ఉల్లిపాయలు, బీన్స్, క్యాబేజీ వంటి గ్యాస్ట్రిక్ కలిగించే ఆహారాలతో గుడ్లు తినడం వల్ల ఈ సమస్య మరింత పెరగవచ్చు. ఈ సమస్యను తగ్గించడానికి, గుడ్లను బాగా ఉడికించాలి. పైన పేర్కొన్న వాటితో గుడ్లను కలిపి తీసుకోకూడదు.

ప్రతి వ్యక్తి శరీరం గుడ్లకు భిన్నంగా స్పందిస్తుంది. కొంతమందికి వీటిని తిన్న తర్వాత ఎటువంటి సమస్యలు ఉండవు. కానీ కొంతమందిలో మాత్రం తక్కువ మొత్తంలో గుడ్లు తిన్న తర్వాత కూడా గ్యాస్ట్రిటిస్ వస్తుంది. కాబట్టి మీ శరీరానికి ఏది సరిపోతుందో తెలుసుకుని దానికి అనుగుణంగా తినడం మంచిది.

## ఇలా జరిగితే 9వసారి ఆసియా కప్ విజేతగా భారత్..

ఆసియా కప్ 2025 టోర్నమెంట్ సెప్టెంబర్ 9న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖాూజు%) గడ్డపై ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 10 నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖాూజు%)తో జరిగే మ్యాచ్‌తో భారత జట్టు ఆసియా కప్ 2025లో తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. సెప్టెంబర్ 14న దుబాయ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. సెప్టెంబర్ 19న ఒమన్‌తో భారత్ తన మూడవ గ్రూప్ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత సూపర్ ఫోర్ దశ ప్రారంభమవుతుంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని 15 మంది సభ్యుల భారత జట్టు ఆసియా కప్ 2025 టోర్నమెంట్ కోసం సెప్టెంబర్ 4న దుబాయ్‌లో సమావేశమవుతుంది. ఈసారి భారత జట్టు ఆటగాళు ్ళ ముంబై నుంచి కాకుండా.. వారి వారి ప్రదేశాల నుంచి నేరుగా దుబాయ్ చేరుకుంటారు.

భారత్ 9వ సారి ఆసియా కప్ గెలుచుకునే ఛాన్స్..

2026 టీ20 ప్రపంచ కప్ వచ్చే ఏడాది భారత్, శ్రీలంకలో జరుగుతుంది. అందుకే, 2025 సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ టోర్నమెంట్ కూడా టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. 2025 ఆసియా కప్ ట్రోఫీని గెలుచుకోవడానికి భారత్ బలమైన పోటీదారుగా మారాలని చూస్తోంది. భారత్ 8 సార్లు ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పుడు 9వ సారి ఛాంపియన్‌గా నిలిచేందుకు ప్రయత్నిస్తోంది. 2025 ఆసియా కప్‌లో భారత క్రికెట్ జట్టు 3 పనులు చేస్తే, ట్రోఫీని గెలవకుండా ఎవరూ ఆపలేరు. అవేంటో ఓసారి చూద్దాం..




1. హార్దిక్ పాండ్యా కొత్త బంతితో ఓపెనింగ్..

ఆల్ రౌండర్ గా హార్దిక్ పాండ్యా 2025 ఆసియా కప్‌లో భారత జట్టు తరపున కీలక పాత్ర పోషిస్తాడు. 2025 ఆసియా కప్ సమయంలో, ప్రతి మ్యాచ్‌లో ఫాస్ట్ బౌలర్ అర్ష్ దీప్ సింగ్‌తో పాటు హార్దిక్ పాండ్యాకు కొత్త బంతిని అందించడం ద్వారా బౌలింగ్ దాడిలో అతనిని ఉంచడం గొప్ప నిర్ణయం కావొచ్చు. హార్దిక్ పాండ్యా బ్యాట్‌తోనూ అద్భుతంగా రాణిస్తున్నాడు. బౌలర్లకు వ్యతిరేకంగా మైదానం ప్రతి మూలలో పరుగులు సాధించగల సామర్థ్యం అతనికి ఉంది. ప్రతి క్లిష్ట పరిస్థితిలోనూ భారతదేశం తరపున వికెట్లు తీయడంలో హార్దిక్ పాండ్యా కూడా నిష్ణాతుడు. హార్దిక్ పాండ్యా ఇప్పటివరకు భారతదేశం తరపున 114 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 27.88 సగటుతో 1812 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇది కాకుండా, హార్దిక్ పాండ్యా బంతితో అద్భుతాలు చేసి 94 వికెట్లు పడగొట్టాడు. టీ20 అంతర్జాతీయ క్రికెట్ లో 'ప్రత్యేకమైన సెంచరీ' వికెట్లు సాధించడానికి హార్దిక్ పాండ్యా కేవలం 6 వికెట్ల దూరంలో ఉన్నాడు.

2. సూర్యకుమార్ యాదవ్ నంబర్-3లో బ్యాటింగ్..

ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన టీ20 బ్యాట్స్‌మెన్‌లలో సూర్యకుమార్ యాదవ్ ఒకరు. 2025 ఆసియా కప్‌ను భారత్ గెలవాలంటే, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ టోర్నమెంట్‌లో నంబర్-3 స్థానంలో బ్యాటింగ్ చేయాల్సి ఉంటుంది. సూర్యకుమార్ యాదవ్ అనేక కీలక సందర్భాలలో నంబర్-3 స్థానంలో బ్యాటింగ్ చేయడం ద్వారా టీ20ఐ మ్యాచ్‌లలో భారత్‌కు దగ్గరి విజయాలు అందించాడు. టీ20ఐలో నంబర్-3 స్థానంలో బ్యాటింగ్ చేయడం సూర్యకుమార్ యాదవ్‌కు ఇష్టం. సూర్యకుమార్ యాదవ్ 200 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేసే తుఫాన్ బ్యాట్స్‌మన్. టీం ఇండియా తరపున సూర్యకుమార్ యాదవ్ 83 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 2598 పరుగులు చేశాడు. ఇందులో 237 ఫోర్లు, 146 సిక్సులు ఉన్నాయి. టీ20 ఇంటర్నేషనల్‌లో సూర్యకుమార్ యాదవ్ 4 సెంచరీలు, 21 హాఫ్ సెంచరీలు సాధించాడు.

3. కుల్దీప్ యాదవ్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో ఛాన్స్..

2025 ఆసియా కప్ ట్రోఫీని భారత్ గెలవాలంటే, ఈ టోర్నమెంట్‌లోని ప్రతి మ్యాచ్‌లోనూ ప్లేయింగ్ ఎలెవన్‌లో కుల్దీప్ యాదవ్ వంటి మ్యాచ్ విన్నింగ్ స్పిన్నర్‌కు అవకాశం ఇవ్వాలి. కుల్దీప్ యాదవ్ డేంజరస్ స్పిన్ వైవిధ్యాలు బ్యాట్స్‌మెన్‌కు పీడకలగా మారుతుంటాయి. కుల్దీప్ యాదవ్ టీ20 ఫార్మాట్‌లో గొప్ప రికార్డును కలిగి ఉన్నాడు. కుల్దీప్ యాదవ్ 40 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 14.07 బౌలింగ్ సగటుతో భారత జట్టు తరపున 69 వికెట్లు పడగొట్టాడు. ఇందులో అతని ఉత్తమ బౌలింగ్ ప్రదర్శన 17 పరుగులకు 5 వికెట్లు. కుల్దీప్ యాదవ్ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో రెండుసార్లు 5 వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ పవర్-ప్లే, మిడిల్ ఓవర్లలో చాలా ప్రమాదకరమైనవాడని నిరూపితమయ్యాడు. కుల్దీప్ యాదవ్ 2024 టీ20 ప్రపంచ కప్, 2025 %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీ టైటిళ్లను భారత జట్టు గెలవడంలో పెద్ద పాత్ర పోషించాడు. కుల్దీప్ యాదవ్ 2024 టీ20 ప్రపంచ కప్‌లో 10 వికెట్లు, %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీలో 7 వికెట్లు పడగొట్టాడు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..